E.K. C.V.V. M.N.

# గురుపూజా మహోత్సవముల ఆహ్వానము

# మాస్టర్ ఇ.కె. ఆధ్యాత్మిక సేవా సంస్థ

## తాడిపత్రి కేంద్రం.

మానవ జన్మము కలిగిన వారికి అంతర్యామి తత్వమునకు సమర్పణగా జీవితమును మలచుకొనుటకు ఆధ్యాత్మిక సాధన తప్పక కావలెను. ఈ ప్రయోజనము కొరకే మహర్షులు సత్రయాగములను నిర్వహించెడివారు. ఈ సాంప్రదాయానుసారమే పరమగురువుల యాశీస్సులను పొంది సహజీవన యోగమార్గము ననుసరించి మానవ జీవితమును సార్థకము చేసికొనుటకై మానవ జాతిపైగల అవ్యాజ కరుణతో మాస్టర్ ఇ.కె.గారు 1965 సం॥ నుండి నిర్వహించి చూపిన

**మాస్టర్ C.V.V. గురుపూజా మహోత్సవములు**

**2025 ఫిబ్రవరి 16 వ తేదీన**

పరమపూజ్యులైన శ్రీ కొత్త రామకోటయ్య, శ్రీశ్రీశ్రీ లక్ష్మణ యతీంద్రులు "అమ్మ" (మాస్టర్ ఇ.కె. సతీమణి) గారి దివ్యాశీస్సులతో శ్రీమాన్ ఎక్కిరాల అనంతకృష్ణ గారి ఆధ్వర్యములో జరుగును.

ఈ మహాయజ్ఞము నందు అందరూ పాల్గొని పరమగురువుల దివ్యాశీస్సులు పొందుదురుగాక.

వేదిక

**జైని చిన్నకంబయ్య, కమలమ్మగార్ల కళ్యాణమండపము, మెయిన్ బజార్, తాడిపత్రి.**

## మాస్టర్ సి.వి.వి.

వీరు కుంభకోణమున జన్మించి, తన శిష్యులైన వారిని వాహికలుగా స్వీకరించి వారి ద్వారమున భుక్తరహిత తారక రాజయోగమును భూమిపై ప్రవర్తింపజేసి, తనను శరణు నొంది సమర్పణచెందిన ఎన్నో కుటుంబములను నిరంతరము కాపాడుచున్న యోగీశ్వరులు. సనాతన యోగమును ఆధునికులకు సైతము అలవడునట్లుగా మలచి యిచ్చిన మహనీయులు.

## మాస్టర్ ఇ.కె.

మాస్టర్ సి.వి.వి. గారి వాహికలలో వీరొకరు. ఆర్ష సంప్రదాయమునకు వీరు ప్రతీక. ప్రాక్ పశ్చిమముల ఆధ్యాత్మిక సమన్వయమునకు వీరొక వారధి. తన పితృదేవులైన శ్రీమాన్ అనంతాచార్యుల వారి నుండి సంక్రమించిన వేద, వేదాంగాది సకల శాస్త్రముల, రామాయణ, భారత, భాగవతాది ఇతిహాస పురాణముల విజ్ఞానమును నిత్యజీవన విధానమునకు అన్వయించి పామరులకు సైతం అందించుటకై అవతరించిన పరమగురువు. సహస్రాధికజనులకు ఆరోగ్యప్రదానము చేసి వారిలో యెందరినో వైద్యులుగా మలచిన అపర ధన్వంతరి.

## మాస్టర్ ఇ.కె.ఆధ్యాత్మిక సేవాసంస్థ :

మాస్టర్ ఇ.కె.గారి జీవితాన్ని ఉపదేశాన్ని స్ఫూర్తిగా గైకొని వారి జ్యేష్ఠ పుత్రులైన శ్రీమాన్ అనంతకృష్ణ గారు 1989 ఆగస్టు 4 వ తేదిన ఈ సంస్థను స్థాపించిరి. మతాలకతీతమైన ఆధ్యాత్మికతను అంతర్యామి ఆరాధన రూపముతో వ్యాప్తినొందించడానికి ఈ సంస్థ కృషి చేస్తున్నది. అందులకై భగవద్గీత, శ్రీ మద్భాగవతము, పతంజలి యోగ సూత్రములు మున్నగు గ్రంథములలో శిక్షణను ఇచ్చుట, గురుపూజలు నిర్వహించుట ఈ సంస్థ ఆధ్వర్యమున జరుగుచున్నవి. దేశవిదేశముల యందు అనేక హెూమియో వైద్యాలయములను నెలకొప్పి రోగార్తులను అర్చించుటయు జరుగుచున్నది. ప్రాక్ - పశ్చిమముల నడుమ ఆత్మీయమైన సమన్వయము సాధించుటకై కృషి సల్పుచున్నది.

## తాడిపత్రి కేంద్రం స్ఫూర్తి ప్రదాతలు :

తాడిపత్రిలో మాస్టరు ఇ.కె. ఆధ్యాత్మిక సేవాసంస్థ సుమారు 42 సం॥ల క్రితం శ్రీ గంటా రామిరెడ్డి గారు ప్రారంభించారు. మాస్టరు ఇ.కె. గారి వద్ద శిక్షణ పొంది ఆ కార్యక్రమములను తాడిపత్రిలో విస్తృతము చేశారు. ఆయన స్ఫూర్తితో శ్రీ వై. బాలసుబ్రహ్మణ్యం గారు, శ్రీ భవనాశి రవీంద్రనాథగుప్త గారు తదితరులు మాస్టరు గారి కార్యక్రమములు ఇక్కడ నిరంతరము కొనసాగడానికి కృషిచేశారు.

## కార్యక్రమములు : 16-02-2025 (ఆదివారం)

**ఉదయం :**

**4-30 ని॥ల నుండి 5-00 గం॥** : నాదస్వరము

**5-00 గం॥ల నుండి 5-30 ని॥** : వేద పఠనము (రుద్రం)
శ్రీమతి సాయి జ్యోతి, శ్రీ రాజేంద్ర

**5-30 ని॥ల నుండి 5-55 ని॥** : గురుస్తుతి-శ్రీ వి.రామచంద్రమూర్తి

**6-00 గం॥ల నుండి 7-30 ని॥** : ప్రేయరు & ప్రవచనము
శ్రీమాన్ ఎక్కిరాల అనంతకృష్ణ గారు

**7-30 ని॥ల నుండి 8-30 ని॥** : అల్పాహార విరామము

**8-30 ని॥ల నుండి 10-00 గం॥**: హోమ సహిత షోడశోపచారపూజ

**10-00 గం॥ల నుండి 10-15ని॥**: నామకరణములు, అన్నప్రాశన, అక్షరాభ్యాసములు

**10-15 ని॥ల నుండి 11-15ని॥**: ప్రసంగము-బ్రహ్మశ్రీ లంక విజయసారథి, పుట్టపర్తి.

**మధ్యాహ్నం:**

**11-15 ని॥ల నుండి 12-15ని॥** : ప్రసంగము- శ్రీ యం.శ్రీమన్నారాయణ

**12-15 ని॥ల నుండి 1-00** : సంకీర్తన
శ్రీ వి.రామచంద్రమూర్తి, హైదరాబాద్.

**1-00 గం॥ నుండి 2-45 ని॥** : భోజన విరామము

**2-45 ని॥ నుండి 4-00 ని॥** : శ్రీ లలితా సహస్రనామ సహిత కుంకుమార్చన

**సాయంత్రం :**

**4-00 గం॥ నుండి 5-00 గం॥** : ప్రసంగము :
బ్రహ్మశ్రీ మల్లాది కైలాస్ నాథ్

**5-00 గం॥ నుండి 5-30 ని॥** : ప్రసంగం : శ్రీ డా॥ వై.మన్‌మోహన్

**5-30 ని॥ నుండి 5-55 ని॥** : ప్రసంగం : శ్రీ వి.రామచంద్రమూర్తి

**6-00 గం॥ నుండి 7-30 ని॥** : ప్రేయరు & ప్రవచనము
శ్రీమాన్ ఎక్కిరాల అనంతకృష్ణ గారు

**7-30 ని॥ నుండి 8-30 ని॥** : సాంస్కృతిక కార్యక్రమములు

**8-30 ని॥** : పాదపూజ - నీరాజనము

ఈ యజ్ఞము నందు నామకరణములు, అన్నప్రాశనలు, **అక్షరాభ్యాసములు** శాస్త్రీయమైన ఆర్ష పద్ధతిలో నిర్వహించబడును. యజ్ఞ స్థలము నందు, పరమగురువుల సన్నిధిలోను, దైవసన్నిధిలోను ఇట్టి కార్యక్రమములకు ముహూర్త నిర్ణయము చేయరాదు అను వైదిక సంప్రదాయము ననుసరించి తమ శిష్యుల కుటుంబములలో చాలా మందికి మాస్టర్ ఇ.కె.గారు ఈ సంస్కారములను గురుపూజలలో ప్రసాదించిరి.

తమ పిల్లలకు నామకరణాదులు చేయించుకొనదలచినవారు **ఫిబ్రవరి 10** వ తేదీలోగా ఈ క్రింది వారికి తెలియజేయవలెను. **తదుపరి 16-02-2025 తేది ఉదయం 9-00 గం॥లకు పిల్లలకు తలస్నానము చేయించి, నూతన వస్త్రములు ధరింపజేసి గురుపూజా వేదిక వద్దకు చేర్చి, నిర్వాహకులకు తెలియజేయవలెను.**

| | |
|---|---|
| **శ్రీ యం. రామకృష్ణా రెడ్డి**<br>సెల్ : 9441668599 | **శ్రీ యస్.బి.రఘునాథ్**<br>సెల్ : 9885234263 |
| **డా॥ జ్ఞానశేఖర్ రెడ్డి**<br>సెల్ : 9490802010 | |

ఇతర కేంద్రముల నుండి వచ్చు సోదరులకు వసతి, భోజనాదులు గురుపూజా ప్రాంగణము నందు ది॥ 15-02-2025 శనివారం రాత్రి నుండి సిద్ధము చేయబడును.

విజ్ఞప్తి :- 1) గురుపూజలలో సంప్రదాయ దుస్తులను ధరించవలెను.
2) కార్యకర్తల సూచనలు పాటించి సహకరించవలెను.

ఇట్లు
సోదర బృందము

**మాస్టర్ ఇ.కె.ఆధ్యాత్మిక సేవా సంస్థ**

శ్వేతద్వీపం, విజయనగర్ కాలని, రామచంద్రలాడ్జ్ ఎదురు వీధి,
తాడిపత్రి, అనంతపురము జిల్లా.

......... వాసుదేవ ..........

(శ్రీ వాసవి గ్రాఫిక్స్, తాడిపత్రి. 9441006612)